తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
15 అక్టోబర్ 2025
పేజీలు : 08



# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- వరంగల్ ఈస్ట్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



వరంగల్ బ్యూరో, అక్టోబర్ 14 (జనం సాక్షి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తోందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. మంగళవారం వరంగల్ పట్టణంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్‌లో వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధి లోని వరంగల్ , ఖిలావరంగల్ మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ రూ. 5,30,61,480/- రూపాయల చెక్కులను, రూ.35, 37, 700 ల చీఫ్ మినిస్టర్ రిలీఫ్ చెక్కులు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువ పత్రాలను మంత్రి అందజేశారు.

వార్త మెయిన్ 7లో



# ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నిర్వహణ సమర్ధవంతంగా జరగాలి

- పోతన నగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ ను సందర్శించిన మేయర్
- ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో వాహనాల వాటర్ సర్వీసింగ్ పాయింట్ ల ఏర్పాటు కు ఆదేశం

వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 14(జనంసాక్షి): ట్రాన్స్ ఫర్ స్టేషన్ నిర్వహణ సమర్ధవంతం గా జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.వరంగల్ పరిధి పోతన నగర్ లో బల్దియా నిర్వహిస్తున్న సెకండ్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ ను మేయర్ మంగళ వారం ఆకస్మికం గా తనిఖీ చేసి నిర్వహణ తీరును క్షేత్ర స్థాయి లో సందర్శించి పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్ ఆవరణలో ప్లాంటేషన్ కోసం చుట్టూ వదిలిన స్థలంలో మొక్కలు నాటడానికి చర్యలు చేపట్టి ప్లాంటేషన్ జరిగేలా చూడాలని ట్రాన్స్ఫర్ స్టేషన్ లో లీచెట్ అనేది నిలువ ఉండకుండా డ్రైన్ ద్వారా వెళ్ళి స్టోర్ పాయింట్ లోకి చేరుకునే విధం గా ఏర్పాటు ఉండాలని ట్రాన్స్ఫర్ స్టేషన్ చెత్త తో కూడిన డంప్ యార్డ్ లాగా ఉండకుండా ఎప్పటికపుడు ఆవరణ ను శుభ్రం గా ఉంచుతూ ఇండోర్ (మధ్య ప్రదేశ్) లో ఏవిధం గా పరిశుభ్రం గా నిర్వహిస్తునారో ఆ తీరు గా ఉండేలా చూడాలని సమయ నిర్వహణ ను పాటిస్తూ స్వచ్ఛ ఆటో ల ద్వారా మిగతా 8లో..

# అక్రమ ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు

- వ్యక్తిగత ప్రయోజనాల కోసం సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం
- టి.జి.ఎం.డి.సి. మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ



మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 14 (జనంసాక్షి) : జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టి.జి.ఎం.డి.సి. మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక మాఫియా కొనసాగుతుందని, అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వస్తున్న అవాస్తవ కథనాలలో ఎలాంటి నిజం లేదని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణా పారదర్శకంగా లబ్ధిదారులకు అందుతుందని, ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. అసంబద్ధమైన, అవాస్తవ ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు.

# వరికి బదులుగా ఆయిల్ పామ్ సాగు ఎకరానికి లక్షన్నర ఆదాయం..

- గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు రైతులకు నూతన పద్ధతులపై సూచనలు..



మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 14 (జనం సాక్షి): బోర్లు, బావులు కింద ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూరగాయలు, మునగ వంటి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న పేర్కొన్నారు. మంగళవారం నెల్లికుదురు, దంతాలపల్లి మహబూబాబాద్ మండలాల పరిధిలోని పలు గ్రామాలను సందర్శించి, రైతులకు పంట మార్పిడి అవసరాన్ని వివరించారు. వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ఎకరానికి మొక్కలు, బిందు సేద్యం, యాజమాన్యం మరియు అంతర పంటలపై యాభై వేలు రాయితీ ఇస్తోందని తెలిపారు. రైతులు పొలం గట్ల మీద, పెరట్లో, డాబాలపై, పండ్ల తోటలలో అంతర పంటలుగా కూరగాయలు సాగు చేయవచ్చని, ప్రో ట్రే నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్ వంటి ఆధునిక పద్ధతులను అవలంబించాలన్నారు. వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి, పసుపు రంగు అట్టలు, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ పద్ధతిలో టమాటా సాగు వంటి పద్ధతులు రైతులకు ఎక్కువ లాభం చేకూరుస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి మానస, ఉద్యాన విస్తరణ అధికారి విజయపాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో బోధనకు దరఖాస్తు స్వీకరణ




**సారంగాపూర్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జామ్ కేజీ బీవీలో తాత్కాలిక ఒప్పంద ప్రతిపాదికన బాటని, మ్యాథ్స్ (పీజీ సిఆర్టి) బోధించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ అన్న పూర్ణ తెలిపారు. ఈనెల 16 వరకు అప్లికేషన్లు తీసుకోబడును అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీ బిఈడితో పాటు టెట్లో అర్హత పొంది ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలతో దరఖాస్తులను కేజీబీవీ కళాశాలలో అందజేయాలని తెలిపారు. వివరాలకు 9705595729 నంబర్కి సంప్రదించాలని కోరారు.

## అప్పారావుపేట బస్సు నడపాలని వినతి



**సారంగాపూర్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** ఒక సంవత్సర కాలం నుండి అప్పారావుపేట బస్సు రాత్రి 8:30 నిర్మల్ నుండి అప్పారావుపేటకు రావడం లేదు దీంతో చాలా తండా గ్రామాల ప్రజలకు ప్రయాణానికి ఇబ్బందిగా మారింది సాయంత్రం ఆరు ప్రైవేట్ వాహనాలు కూడా లేక ఇబ్బంది పడుతున్నారు ప్రయాణికుల సౌకర్యార్థం రాత్రి బస్సు యధా విధంగా అప్పారావుపేట గ్రామానికి బస్సు నడపాలని నిర్మల్ డిపో మేనేజర్ కే పండరి కి తండా గ్రామ ఎక్స్ సర్పంచులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దుప్య తాండ ఎక్స్ సర్పంచ్ జాదవ్ ప్రహ్లాద్, కుప్తీ గ్రామ ఎక్స్ సర్పంచ్ జాదవ్ కైలాష్, రాథోడ్ నారాయణ, పవర్ కైలాష్ పాల్గొన్నారు.

## రైతు చేనులో అజిత్ సీడ్స్ సోయాబీన్ పంట క్షేత్ర ప్రదర్శన




**సారంగాపూర్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలంలోని కుస్లి గ్రామంలో అజిత్ 802 రకం సీడ్స్ కంపెనీ ఆర్ఎం వేణు యాదవ్, ఎస్ఓ భూషణ్ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు నర్సాపూర్ మండలంలోని కుస్లి గ్రామంలో గణేష్ పటేల్ రైతు చేన్లో అజిత్ 802 సోయాబీన్ రకం ను అవగాహన సదస్సు నిర్వహించారు.అజిత్ సీడ్స్ ఆర్ ఎం వేణు యాదవ్ మాట్లాడుతూ అజిత్ సీడ్స్ కంపెనీ వారి సోయాబీన్ రకం ఏపుగా పెరిగి అన్ని రకాల వాతావరణం పరిస్థితిలను చీడ పురుగుల ను సమర్థంగా తట్టుకొని ఒక్క మొక్కకు సుమారు 45 నుండి 48 సోయాబీన్ కాయలు కాస్తున్నాయి రైతులు ఇలాంటి అధిక దిగుబడి ఇచ్చే అజిత్ సీడ్స్ ను రైతులు ఎంచుకోవాలని సూచించారు.అదేవిధంగా దాదాపు ఎకరానికి 12నుండి 15 కుంటలు దిగుబడి వస్తుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు తన పంట నమోదు చేసుకోవాలి

### ఏవో వేణు యాదవ్



**గంగారం అక్టోబర్ 14 (జనంసాక్షి):** మండల వ్యాప్తంగా ఉన్న ప్రతీ రైతు పంటల వివరాలు వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో ఆన్లైన్ లో నమోదు చేసు కోవాలని గంగారం మండల వ్యవసాయ అధికారి వేణు యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. వానకాలంలో సాగు చేసిన పంట వివరణలు రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి అన్నారు. పంట నమోదు ఆధారంగానే ప్రభుత్వం పంటల కొనుగోలు పంట నష్ట పరిహారం రైతు భరోసా వంటి పథకాల లబ్ధి ఉంటుంది అన్నారు. గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈఓ)ను సంప్రదించాలని తెలిపారు. రైతులు సాగు చేసిన పంట వివరాలు సర్వే నంబర్ల వారిగా ఏ పంట వేశారో నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న రైతు వేదికల్లో సంప్రదించాలని కోరారు.

# తడిసిన మొక్కజొన్నలను తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చేయాలి

- గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



**గూడూరు,అక్టోబర్ 14 (జనంసాక్షి):** ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన మొక్కజొన్నలను తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చేయాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ గూడూరు,కొత్తగూడ,గంగారం, ఏరియా కమిటీ సమావేశం జనగం వీరస్వామి అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశానికి శ్రీనివాస ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గూడూరు, కొత్తగూడ,గంగారం,ఏరియాలో ఎక్కువగా రైతులు మొక్కజొన్న పంటలను సాగు చేస్తున్నారని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చే సమయంలో,అతివృష్టి వల్ల మొక్కజొన్న పంటలు కల్లాల్లో తడిసి ముద్దాయినయని,పెట్టిన పెట్టుబడి రాకా,ప్రైవేటు వంటి వ్యాపారస్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి,పంటలు చేతికి రాకపోవడంతో,పంటలు పండించిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యేకంగా మొక్కజొన్నలను కొనుగోలు చేసేందుకు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ ఏరియా కార్యదర్శి నక్క సైదులు,కొమరం భాగ్యలక్ష్మి, అడ్డూరి లక్ష్మణ చారి,దుర్గం లక్ష్మయ్య, రామటింకి చంద్రయ్య,దుర్గ మురళి, ముయ్యబోయిన సుమలత,గాజపోయిన ప్రశాంత్, అడ్డూరి బ్రహ్మచారి,తదితరులు పాల్గొన్నారు.

# బిసి సమాజన్ని వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి జనగామ జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని కాంగ్రెస్ ప్రభుత్వం బిసి సమాజన్ని వంచిస్తున్నదని బిజెపి జనగామ జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్ అన్నారు. స్టేషన్ ఘనుపూర్ నియోజకవర్గంలోని చిల్పూర్ మండలం వంగాలపల్లి గ్రామంలో మీడియా జిల్లా కన్వీనర్ కదుగాయ రమేష్ అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బిసిల కోసం పోరాటం చేస్తోందన్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు, ఎప్పటి నుంచో కట్టుబడి ఉందని, మన ప్రధానమంత్రి బీసీ రేపు స్థానిక సంస్థల ఎలక్షన్ లో భారతీయ జనతా పార్టీ అధికారం లోకి రావాలని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలో వస్తుందని, ఆ తర్వాత ఈ తరఫున బీసీ సీఎం అనే విషయం తెలియపరచారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇప్పుడు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కచ్చితంగా తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేస్తాం అని,జనగామ జిల్లాలో అన్ని ఎంపి టిసి, జడ్పిటిసి, సర్పంచ్ వార్డ్ నెంబర్లను కచ్చితంగా గెలుస్తామని ధీమాను వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల ను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైం దని విమర్శించారు. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 21 బీసీ హామీలను అమలు చేయడం లో విఫలమైందని అన్నారు. తెలంగాణలో బీసీలను ఏకంచేసి కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ మోసపూరిత విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని జనగామ జిల్లా అధ్యక్షులు చౌడ రమేష్ బిజెపి పార్టీ పిలుపునిచ్చారు. బీసీల హక్కుల కోసం పోరాడుతూ, రాబోయే ఎన్నికల లో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో కి తీసుకెళ్లి బిజెపి తెలంగాణలో పక్కా అధికారంలోకి రావడం బీజేపీ ప్రధాన లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఐలోని అంజి రెడ్డి, భాగాల నవీన్ రెడ్డి, జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాల్నే శ్రీనివాస్ గౌడ్, బిజెపి మీడియా జిల్లా కన్వీనర్ కదుగా య రమేష్, స్టేషన్ఘన్పూర్ మండల అధ్యక్షుడు వెంకట రమణ, చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్, జనరల్ సెక్రటరీ వెలిశాల శ్రీనివాస్, ఆరూరి ప్రణీత, మాధవైన ఐలయ్య, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్కి ఘన సన్మానం

**మహబూబాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 14 (జనంసాక్షి):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంబాలపల్లిలో భారత సైన్యంలో 24 సంవత్సరాలు సేవలందించి పదవీ విరమణ పొందిన పాఠశాల పూర్వ విద్యార్థి, ఆర్మీ జవాన్ కొలిశెట్టి సుధాకర్ని పాఠశాల బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిజ మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసి సేవలందించిన సుధాకర్ సేవలు అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. దేశభక్తి, క్రమ శిక్షణ, సేవాభావం వంటి విలువలను విద్యార్థులు అలవరచుకోవాలని పిలుపు నిచ్చారు. తన అనుభవాలను పంచుకుంటూ, పదవీ విరమణ పొందిన ఆర్మీ జవాన్ కొలిశెట్టి సుధాకర్ మాట్లాడుతూ "దేశ రక్షణ దళంలో పనిచేయ డం నా జీవితంలో గర్వకారణం. సైన్యంలో పనిచేయడం ద్వారా నాకు దేశ సేవ చేసుకునే అవకాశం లభించింది. యువత దేశ రక్షణలో భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నాను" అన్నారు. ఈ సందర్భంగా కంబాలపల్లి కథలు చిత్ర దర్శకుడు గుర్రాల ఉదయ్ని కూడా పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ సహాయం శ్రీధర్ రెడ్డి, కాసం శ్రీనివాసరావు, తిరుపతి, శిబారాణి, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, వీరభద్రం, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సుధాకర్ కొలిశెట్టి వెంకన్న పాల్గొన్నారు.



## ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ




**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** చిల్పూర్ మండల కేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పుర స్కరించుకొని కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధ న పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట్ల పల్లి శ్రీధర్ రావు- కిరణ్మయి దంపతులు 516 రూపాయలు చెల్లించి అష్ట దళ పాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపిం చుకు న్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదములు స్వీకరి ంచినారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్, మహేష్, కృష్ణ ఆలయ ధర్మకర్తలమండలిసభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణ కొరకు ఆహార నియమాలు పాటించాలి

- ఎన్ఎస్ఎస్ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్

**తొర్రూరు , అక్టోబర్ 14 (జనంసాక్షి):** నేటి పరిస్థితుల్లో ఆరోగ్య సంరక్షణ కొరకు ఆహార నియమాలు పాటించాలని మహబూబాబాద్ జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బ తండలో మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం 4వ రోజున ఉదయం 5:30 గంటలకు శారీరక వ్యాయామ కార్యక్రమాన్ని నిర్వహించారు. తర్వాత దుబ్బ తండాలో ఆరోగ్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, మరియు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఎస్ మహబూబాబాద్ జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్, మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ఒ. స్రవంతి లు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో ఆహార నియమాలు పాటించాలని, ఆరోగ్యమే అసలైన సంపదని, కావున యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే శారీరక, మానసిక ఆరోగ్యం కలిగి ఉండాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని, పరిశుభ్రత, నీటి సంరక్షణ, మరియు వ్యాధుల వ్యాప్తి , నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మితాహారం, వ్యాయామంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో ఉండాలని, ఆరోగ్యంపై దృష్టి




పెట్టాలని సూచించారు. మంచి ఆరోగ్యానికి ఆహార అలవాట్లే ప్రధానమని, ప్రస్తుత యాంత్రీకరణ జీవనంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆహార అలవాట్లు, ప్రతి రోజూ వ్యాయామం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో షుగర్, బరువు, హిమోగ్లోబిన్, బీపీ, సాధారణ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహిం చబడ్డాయి. డాక్టర్లు ప్రజలకు ఆరోగ్య రక్షణకు సంబంధించిన సలహాలు ఇవ్వడమే కాకుండా, సమతుల్య ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, శుభ్రమైన నీరు త్రాగడం వంటి అలవాట్లను అలవరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రజిని ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఝాన్సీ, సంగీత పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు
- జయముఖిలో ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ తరగతులు ప్రారంభం

**చెన్నారావుపేట, అక్టోబర్ 14 (జనంసాక్షి):** రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్శనలో విద్యా ర్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు. ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలన చేశారు.అలాగే పాఠశాల లోని వంట గదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ను పెట్టాలని తెలిపారు. పాఠశాలలో వున్న స్టోర్ రూంను తనిఖీ చేసి తాజా కూరగాయలు , వంటనూనెలను అలాగే ఐ ఎఫ్ఎల్ ప్యానెల్, ఖాన్ అకాడమీ, సైన్స్ ల్యాబ్ ల గురించి ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.అలాగే వికసిత భారత్ బిల్డ్ దాన్ 2025 నందు పాఠశాల వివరాలను నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు. అదేవిధంగా ముగ్ధంపురం గ్రామంలోని జయముకి ఇంజనీరింగ్ కళాశాలలో ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్



ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్ పై జరుగుతున్న ఒరియెంటేషన్ తరగతులను ప్రారంభించారు.ఈ తరగతులను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ, మండల విద్యాశాఖ అధికారిని సరళ, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, సిఆర్పి సంపత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**మల్హార్, అక్టోబర్ 14(జనంసాక్షి):** మండలం లోని రుద్రారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజి వార్డు మెంబర్ అప్పాల కొమురయ్య కు వెన్నెముకకు సంబంధించిన శస్త్ర చికిత్స జరగగా పరామర్శించి యోగక్షేమాలు అడిగిన మంథని బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్.అధైర్య పడద్దు అండగా నేనున్నా అని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పగడాల ధనలక్ష్మి - నారాయణ,మాజీ ఉపసర్పంచ్ బుడిగే వెంకటేష్,మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్,మాజీ వార్డ్ మెంబర్స్ కొమ్మర లక్ష్మణ్, మడిపోజు వెంకట చారి, సీనియర్ నాయకులు కాటం సత్యనారాయణ , పగడాల పెద్ద లింగయ్య,నౌళ్ల సంపత్, బడితల వెంకటస్వామి,యూత్ నాయకులు కౌటం రవి, సతీష్, పగడాల రాము,బడితల కార్తిక్, శ్రీరాముల ప్రశాంత్, చంద్రశేఖర్, సంజయ్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



**బెల్లంపల్లి, అక్టోబర్ 14, (జనంసాక్షి):** అండర్ 19 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు నాయిని శ్రీజ ఎంపికైంది. మహబూబాబాద్ లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. హెచ్ఈసి సెకండ్ ఇయర్ విద్యార్థిని నాయిని శ్రీజ ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ అవునూరి అంజయ్య అభినందించి మెడల్, సర్టిఫికెట్ అందజేశారు. హిమాచల్ ప్రదేశ్ లో జరగబోయే జాతీయ స్థాయి అండర్ 19 కబడ్డీ పోటీల్లో పాల్గొననుండటం పట్టణానికే గర్వకారణం అన్నారు. ఈసందర్భంగా ఎస్జిఎఫ్ అండర్ 19 కార్యదర్శి బాబురావు, కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జి చంద్రయ్య మాట్లాడుతూ శ్రీజ జాతీయ స్థాయిలో రాణించి మరెన్నో విజయాలు సాధించాలని, క్రీడలతో పాటు చదువుల్లోను రాణించి గొప్ప పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు శ్రీజను అభినందించారు.

# ఉప్పరపల్లిలో స్నేహ సంఘాల పై విద్యార్థులకు అవగాహన



**చెన్నారావుపేట, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో స్నేహ సంఘాలపై విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్నేహ సంఘాల పనితీరు, వైద్య ఆరోగ్య సలహాలు, ఉపాధి రంగాలు, క్రీడల పై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి స్నేహ సంఘాలలో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ, ఐకెపి సీసీ బాబు, అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, రజిత, ఏఎన్ఎం రమ, వివో ఏలు శ్యామ్, శరత్ బాబు, మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# పారామెడికల్ కోర్సులలో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం

## ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ లకావత్



**మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 14 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర పారామెడికల్ బోర్డు, హైదరాబాద్ వారి ఉత్తర్వుల మేరకు డి.ఎం.ఎస్.టి.30 సీట్లు), డి.ఇ.సి.జి. (డిఈసిటి 30 సీట్లు) పారా మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ లకావత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తులు www.tgpmb.telangana.gov.in వెబ్సైట్ ద్వారా అక్టోబర్ 28, 2025 సాయంత్రం 5 గంటలలోపు సమర్పించవలసి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు కావలసిన ఒరిజినల్ సర్టిఫికెట్లు, వాటి జిరాక్స్ ప్రతులు, స్వీయ ధ్రువీకరణ, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, అలాగే రూ.100/- రుసుము జతపరిచి ప్రభు త్వ వైద్య కళాశాల, మహబూబాబాద్ నందు అక్టోబర్ 28 సాయంత్ర ం 5 గంటలలోపు సమర్పించాలని సూచించారు. దరఖాస్తులో తప్పుడు వివరాలు లేదా అసంపూర్ణ సర్టిఫికెట్లు సమర్పించిన పక్షంలో అట్టి దరఖాస్తులు తిరస్కరించబడతాయని ఆయన హెచ్చరించారు. మరిన్ని వివరాలకు www.tgpmb.telangana.gov.in వెబ్సైట్ సందర్శించవచ్చని పేర్కొన్నారు.

# నేటి నుండి ఉచిత గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు

## చెన్నారావుపేట పశువైద్యాధికారి మంజీలాల్...



**చెన్నారావుపేట, అక్టోబర్ 14 (జనంసాక్షి):** నేడు బుధవారం నుండి నవంబర్ 6వ తేదీ వరకు చెన్నారావుపేట మండలంలోని అన్ని గ్రామాలలో ఆవులు, గేదెలకు ఉచిత గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని చెన్నారావుపేట పశువైద్యాధికారి మంజీలాల్ మంగళవారం తెలిపారు. నేడు 15వ తేదీన ఖాదర్ పేట, లింగగిరి, కోనాపురం, 16న సూర్యాపేట తండా, కాల్ నాయక్ తండ, 17న గొల్లభామ తండా, తోపనగడ్డ తండా, 18న గొల్లపల్లి, బాపు నగర్, 21న జోజిపేట నారాయణ తండా, లింగాపురం, 22న పాపయ్యపేట, శంకరం తండా, మేగ్య తండా, 23న ధర్మ తండా, 24న అమృతండా, కందిగడ్డ తండా, ఉప్పరపల్లి, 25న భోజెరువు, 27న పుల్లయ్య బోడు తండా, పత్తి నాయక్ తండ, 28న ఎల్లాయ గూడెం, 29న చెరువుకొమ్ము తండా, అమీనాబాద్, 30న 16 చింతల తండా, 31న బోడ మాణిక్యం తండా, నవంబర్ 1న తిమ్మరాయిని పహాడ్, జల్లి, 4న అక్కల్ చెడ, 5న ఈర్య తండా, 6న చెన్నారావుపేట గ్రామాలలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని గ్రామాలలోని పశువుల పెంపకం దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రాష్ట్ర డీజీపీనీ కలిసిన తుల అరుణ్



**బోథ్, అక్టోబర్ 14(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డీజిపి) గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐపిఎస్ అధికారి శివధర్ రెడ్డి నీ ఏఐసిసి విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన గురుకుల విద్యార్థులు



**కడెం అక్టోబర్ 14 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో సోమవారం రోజున పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో వాలీబాల్ అండర్ 17 బాలికల ఎంపిక పోటీలు నిర్వహించగా. ఈ పోటీలకి కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ టీ జి ఎస్ డబ్ల్యూ ఆర్ జె సి గురుకుల కళాశాలకు చెందిన బ్లెసిన, మేఘన విద్యార్థినిలు క్రీడా పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయికి ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ శకుంతల ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఈనెల 15 బుధవారం రోజున కొమరం భీమ్, ఆసిఫాబాద్ జిల్లాల్లో జరిగే జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో పైన తెలిపిన ఇద్దరు విద్యార్థినిలు పోటీలలో పాల్గొనడం హర్షనీయమని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శకుంతల మాట్లాడుతూ… ఇప్పటికే చాలామంది విద్యార్థులు వారికి ఉన్న నైపుణ్యంలో ప్రతిభ కనబరిచినప్పటికీ వీరిలాగే ప్రతి ఒక్క విద్యార్థి కూడా తమకు ఉన్న నైపుణ్యంలో ముందుకొచ్చి ప్రతిభ కనబరచాలని, ప్రతి ఒక్కరికి ఉపాధ్యాయుల తరపున సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సునీత, కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మహిళ వ్యవసాయ కూలీలకు ఉపకరణాల పంపిణీ



**గణపురం అక్టోబర్ 14 (జనంసాక్షి):** మండలంలోని పరశురాంపల్లి గ్రామంలో 150 మంది మహిళా వ్యవసాయ కూలీలకురోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సహకారం తోసేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ ఉపకరణాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీల కొరత ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాల్లో ఉన్నకొద్ది మంది కూలీలకు తక్కువ శ్రమ తో పనులు చేసే విధంగా పనిముట్లు అందించాలనే ఉద్దేశ్యంతో రోటరీ క్లబ్ వరంగల్ సహకారం పనిముట్లు అందించటం జరిగిందని,ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొండూరు శివ ప్రసాద్ క్లబ్ మెంబెర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆదర్శ రైతు కట్కూరి తిరుపతి రెడ్డి లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షుని రాజీనామా



**ఆత్మకూరు, అక్టోబర్ 14 (జనంసాక్షి):** గత 15 సంవత్సరాలుగా ఆత్మకూరు తెలుగు దేశం మండల పార్టీ అధ్యక్షుని గా ఉంటూ తెలుగుదేశం పార్టీకి అన్ని రకాలుగా అండగా ఉంటూ తెలుగుదేశం పార్టీని ఆత్మకూరు మండలంలోనీ అన్ని గ్రామాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహించాడం జరిగింది. కానీ ఇప్పుడూ స్థానిక సంస్థలు ఎన్నికలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ పోటీ ఉండదని స్పష్టత రావడంతో నేను ఆత్మకూర్ మండల అధ్యక్ష పదవికి టీడీపీ పార్టీ కి కూడా రాజీనామా చేయడం జరిగింది. త్వరలో నా భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తా అని గోనె మధుకర్ మీడియా పత్రికా సమక్షంలో తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**నడికూడ, అక్టోబర్ 14 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచి, ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు.మంగళవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తి లోని ప్రభుత్వ ఉన్నత , ప్రాథమిక పాఠశాలలు, రెండు అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠ్యాంశాలకు సంబంధించి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి అభ్యసన స్థాయిలను పరీక్షించారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం అమలు తీరు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకుని వంట గదులను పరిశీలించి మెనూ గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని మరింత మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉన్న రెండు అంగన్వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న మెనూ చార్ట్ ను జిల్లా కలెక్టర్ అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న కార్యక్రమాలను గురించి ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రాలలోని వంట గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ రాణి, మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల స్వామి, భరత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పట్టణంలోని రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

### ఎంసిపిఐయూ డిమాండ్




**బెల్లంపల్లి, అక్టోబర్ 14, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని రోడ్లకు మరమ్మ త్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎంసిపిఐయూ నాయకులు పాత మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి కొత్త బస్టాండ్ వరకు రోడ్డు చెడిపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని అన్నారు. గుంతలమయంతో ప్రజలు అవస్థలు పడుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రోడ్లన్ని గుంతలమయం కావడం వల్ల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, గుంతలలో పడి చాలామంది కింద పడి గాయాల పాలవుతున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు కానీ, ఎమ్మెల్యే స్పందించకపోవడం అనేది చాలా సిగ్గుచేటన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, రోడ్లమీద మట్టి పేరుకు పోయి రోడ్డు మీద వెళ్తున్న వాహనదారులకు మట్టి కళ్ళల్లో పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నాయన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి దుమ్ము ఊడిచే యంత్రాన్ని తీసుకొచ్చినప్పటికీ దానినీ ప్రక్కన పెట్టడంలో అంతర్యం ఏమిటో అర్థం కావట్లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యే స్పందించి రోడ్డును మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఎంసిపిఐయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్, ఖమ్మం శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్ల నిర్మాణానికి రూ, 24 కోట్ల 30 లక్షల నిధులు మంజూరు

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, అక్టోబర్ 14 (జనంసాక్షి):** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మర్యాదపూర్వకం గా కలిసి నియోజకవర్గంలోని గిరిజన తండాలు, గూడాల ప్రాంతాల అభివృద్ధికి అంశాలపై పలు ప్రతిపాదనలు సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో మాట్లాడుతూ ఇటీవల పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థన మేరకు వివిధ మండలాల్లోని తాండాలు, గూడాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని తెలిపారు. దానికి సంబంధించిన రూ,24 కోట్ల 30 లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ ఉత్తర్వులు (జీ.ఓ) ను మంత్రి లక్ష్మణ్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంత్రి లక్ష్మణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం లోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి వల్ల తాండాల ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడతాయ ని, రవాణా సౌలభ్యం ఏర్పడుతుంది అని పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గం లోని వివిధ మండల కేంద్రాల్లో బంజారా భవనాల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే యశ్విని రెడ్డి మంత్రి లక్ష్మణ్ ను అభ్యర్థించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, పాలకుర్తి నియోజకవర్గం లో గిరిజనులు అత్యధికంగా ఉన్నారు. వారి సామాజిక, సాంస్కృతిక అవసరాల దృష్ట్యా తాండాలు, గూడాలను మరింత అభివృద్ధి చేసేందుకు బంజారా భవనాలను మంజూరు చేస్తాను అని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

## 42వ డివిజన్లో 30 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్లో తూర్పు నియోజకవర్గానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర అడవి పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం అందించినారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వివాహం జరిగిన తర్వాత చాలా రోజులు వేచి చూస్తే తప్ప కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు వచ్చేవి కావని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా వారికి రావలసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ మొదలైన చెక్కులను అందిస్తుందన్నారు 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ 42 వడివిజన్లోని 30 మంది లబ్ధిదారులకు మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరిగినదని అన్నారు. చెక్కులను అందించిన మంత్రి కొండా సురేఖ కి డివిజన్ లబ్ధిదారులందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

# సుప్రీం కోర్టు జడ్జిపై దాడిని ముక్తకంఠంతో ఖండించాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 14, (జనంసాక్షి):** సుప్రీం కోర్టు జడ్జిపై దాడిని దేశం మొత్తం ముక్తకంఠంతో ఖండించాలని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈసందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి శ్రీధర్, దేవి పోచన్నలు మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడి చెయ్యడానికి సనాతనం అనడం దివాళాకోరు రాజకీయమని అన్నారు. దాడికి సిద్ధపడ్డ నిందితుణ్ణి నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సనాతన దర్మం పేరిట హింసను ప్రోత్సహిస్తే సనాతన దర్మం కూడా ఒప్పుకోదని అన్నారు. సనాతన దర్మం పేరిట దాడులు, చంపడాలు, బెదిరింపులు బీజేపీ అధికారంలోకి వచ్చాక పెరిగాయని ఆరోపించారు. సనాతన దర్మం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలు ఒప్పుకుంటారని భావిస్తే అది తప్పుడు ఉద్దేశ్యమని సనాతన ధర్మం పేరిట దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కోట్లాది హిందువులు ఆరాధించే సమ్మక్క సారలమ్మలను కించపరుస్తూ మాట్లాడిన హిందూ మతానికి తప్పుడు అర్ధం ఇచ్చిన చిన్నజీయర్ స్వామిని ఎందుకు ప్రశ్నించలేదంటే అతను బ్రాహ్మణుడని అన్నారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ బ్రాహ్మణుడు అయితే ఇలాంటి దాడులు చేసేవారా అని ప్రశ్నించారు. ఒక దళిత బిడ్డ ఉన్నతస్థానంలో కూర్చోవడం సహించలేని ఆధిపత్య కుల దురహంకారమే ఆ రాకేష్ కిషోర్ ను ఉసిగొలిపిందన్న సత్యం అందరికీ



అర్థమవుతుందని, మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠినమైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. భారత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తికి జరిగిన అవమానం ఈ దేశంలో ఉన్న 140 కోట్ల మంది ప్రజలకు దైవంగా భావించే న్యాయస్థానానికి జరిగిన అన్యాయంగా భావించాల్సిన తరుణమిది అన్నారు. మనువాదం ముసుగులో చెప్పులతో దాడి చేస్తూ దాన్ని సమర్థించుకుంటూ వారు పొందుతున్న శునకానందం చూస్తుంటే వాళ్ల అమాయకత్వాన్ని చూస్తుంటే అపహాస్యమేస్తుందన్నారు. ఇది న్యాయమూర్తిపై జరిగిన దాడి కాదని, రాజ్యాంగంపై, బావవ్యక్తికరణపై జరిగిన దాడి అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి సభ్యుడు బొల్లం తిలక్ అంబేద్కర్, నాయకులు కుంట ప్రకాష్, కామెరా శ్రీనివాస్, రెడ్డి సారయ్య, దేవి కిరణ్ లాల్, సదాలక్ష్మి, మహేష్, సందీప్, రాజేందర్, సంపత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట అక్టోబర్ 14, (జనంసాక్షి):** ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్, లక్షెట్టిపేట మండల కేంద్రాలలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో అన్ని సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ గైర్హాజరు అయినట్లయితే, అందుకు గల కారణాలను తెలుసుకోవాలని, విద్యార్థుల హాజరు శాతం పెంపొందించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాల తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల విద్యార్థులకు అవగాహన



కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. సెలవులు పూర్తిచేసుకుని తిరిగి పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల తల్లిదండ్రులను ఫోన్ లో సంప్రదించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చర్యం తీసుకోవాలని తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసనా సామర్థ్యాలను పరీక్షించారు. జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలో విద్యనభ్యసించి నీట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నిర్మల్ జిల్లాలో ఎం.బి.బి.ఎస్. సీటు సాధించిన విద్యార్థినిని స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ అందజేత

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు హాజరవుతున్న ఎనిమిది మంది 8వ తరగతి విద్యార్థులకు యూత్ ఫర్ సేవ సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మేనేజర్ మెంగా అరవింద్ మంగళవారం రోజున స్టడీ మెటీరియల్ మాదిరి ప్రశ్నపత్రాలను అందచేయడంజరిగిందని పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు పెనుమాటి వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో చదువుకుంటున్న పేద విద్యార్థుల కోసం జాతీయ స్థాయి ఉపకార వేతనం ప్రతి సంవత్సరం అందిస్తున్న విషయం తెలిసిందే, ఈసందర్భంగా పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఎక్కువమంది విద్యార్థులకు సంస్థ తరఫున స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు అరవింద్ తెలిపారు. విద్యార్థులందరూ ఈ స్టడీ మెటీరియల్ ను పూర్తిస్థాయిలో ఉపయోగించి మంచి మార్కులతో స్కాలర్షిప్ పొందాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్ర, లింగమూర్తి, డి శ్రీనివాస్, రవీందర్, యం శ్రీనివాస్,సోమేశ్వరి, జగదీష్, రవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.




# రవీందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**తొర్రూరు అక్టోబర్ 14 (జనంసాక్షి):** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా వారి ఆర్థిక సహకారము తో తొర్రూరు అంబేద్కర్ క్రాస్ రోడ్ దగ్గర అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొర్రూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సూరం రాంనరసయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్నదానం ఎంతో గొప్పనైనది అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న ,లయన్ టి వెంకట్ రెడ్డి ,డిస్టిక్ జిఎంటి కోఆర్డినేటర్ ఆర్ సి దామెర సురేశ్ , జెడ్ సి చిదిరాల నవీన్ , సెక్రటరీ ముదుపు రవీందర్ రెడ్డి , ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్ , జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ ,వేముల రమేష్ పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబ సభ్యులను పరమర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**టేకుమట్ల అక్టోబర్ 14 (జనంసాక్షి):** టేకుమట్ల మండలం, రామకిష్టాపూర్ (టి) గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ మాజీ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ల శ్రీను మాజీ సర్పంచ్ సదయ్య ల మాతృమూర్తి కీ.శే కట్ల లింగక్క నిన్న రాత్రి పరమ పదించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి హుటాహుటిన రామకృష్ణాపూర్ టీ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి మృతురాలు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అనంతరం కుటుంబ సభ్యులు ఎవరు అధైర్య పడవద్దు అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల ముఖ్య నాయకులు ఆది రఘు, బందెల నరేష్, పోతనవేణి ఐలయ్య, నేరెళ్ల శ్రీనివాస్,కొండ్ర ఓదెలు,అప్జల్, అచ్చే లచ్చయ్య, సాద. మహేందర్,నిమ్మల స్వామీ,గిరవేణి. భాస్కర్, బోండ్ల సతీష్,,నూనెటి కుమార స్వామి, అరుణ్ కుమార్, నూనెటి రాజు, సాద. తిరుపతి, రాం రాంచందర్, కోలుగురి. నాగరాజు,స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాల్ నాయక్ తండాలో పోషణ మాసం కార్యక్రమం



**చెన్నారావుపేట, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మండలంలోని కాల నాయక్ తండ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ, బాలింతలు, తల్లులు, చిన్నారులకు పౌష్టికాహారం, చిరుధాన్యాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. అలాగే అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ కుంద రాహుల్ వార్, ఆయా సాంకీ, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఓటు చోరీ పై వారసంతలో ప్రచారం

**బోథ్ అక్టోబర్ 14 (జనంసాక్షి):** ఏఐసిసి పిలుపుమేరకు బోథ్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఓటు చోరికి వ్యతిరేకంగా ఎన్నికల కమిషన్,బీజేపీ పార్టీ చేస్తున్న వ్యతిరేక విధానాలపై విధి వ్యాపారులను కలుస్తూ ప్రచారం నిర్వహించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంగయ్య, పసుల చంటి,ఉమేష్,మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా సింగరేణి ఆర్కే 5 గనిలో ఐఎన్టియూసి యూని యన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం గని పిట్ కార్యదర్శి కొత్తూరి నంబయ్య నేతృత్వంలో ముఖ్య అతిథిగా



ఐఎన్టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు, శ్రీరాంపూర్ బ్రాంచ్ ఇంచార్జ్ జెట్టి శంకర్రావు పాల్గొనగా సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా జెట్టి శంకర్రావు మాట్లాడుతూ ఐఎన్టియుసి పోరాట ఫలితంగా కార్మికులకు నేడు అనేక ఆర్థిక ప్రయోజనాలు లభిస్తున్నాయన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నేతలు యాజమాన్యంతో చర్చలు జరుపుతున్నారని,నెలకారున యాజమాన్యం కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహిస్తున్నారని తెలిపారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి జనక్ ప్రసాద్ నాయకత్వంలో కార్యాచరణ రూపుదిద్దుకుంటుందని తెలియజేశారు. కార్మికులు స్వచ్ఛందంగా సభ్యత్వ రుసుములు యూనియన్ స్కానర్ ద్వారా చెల్లించి తమ మద్దతును ప్రకటించి యూనియన్ సభ్యత్వాన్ని పొందున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగే స్వామి,తిరుపతి రాజు,జీవన్ జోయల్,గని అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మహేష్ రెడ్డి,మోతే రవి,సెంట్రల్ సెక్రటరీ పి.మల్లారెడ్డి,ఏరియా నాయకులు పెద్దిరాజు,శ్రీనివాసరావు,షిఫ్ట్ కార్యదర్శి దూట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ పోర్ట్ చార్జీలు పెంచేంత వరకు ఆందోళన విరమించం బొగ్గు లారీ టిప్పర్ అసోసియేషన్ నాయకులు



**మల్హర్, అక్టోబర్ 14(జనం సాక్షి)**తాడిచర్ల ఓసీపీ బ్లాక్ 01 నుండి కెటిపిపి చెల్పూర్ పవర్ ప్లాంట్ కు బొగ్గు రవాణా చేస్తున్న బొగ్గు లారీ టిప్పర్ల కిరాయి చార్జీలు పెంచేంత వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని మల్హర్ రావు మండల బొగ్గు టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు గిరినేని రాజు తెలిపారు. మంగళవారం మండలంలోని కొండంపేట ప్రదాన రహదారి పై సమ్మె కొనసాగిస్తూ రాస్తారోకో కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఎనిమిదేళ్ళుగా బొగ్గు రవాణా చేస్తున్నామని తెలిపారు. పెరిగిన డీజిల్, మెయింటనేన్స్, డ్రైవర్ జీతాలకు అనుగుణంగా కిరాయిలు పెంచాలని ఎన్నోసార్లు కోరినప్పటికి ట్రాన్స్ పోర్ట్ యజమానులు విని వినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడిచర్లలో భూములు కోల్పోయి ఉపాది లేక మోటార్ ఫీల్డ్ ఎంచుకున్న మాకు ఎనిమిదేళ్ళుగా చార్జీలు పెంచక ఇచ్చే కిరాయిలు గిట్టుబాటు కాకా అప్పుల పాలవుతు నష్ట పోతున్నట్లు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు జెన్కో, ఏఎమ్మార్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొయ్యూరు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బొగ్గు టిప్పర్ అసోసియేషన్ నాయకులు, యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలికను తల్లి కి అప్పగించిన ఆర్టీసీ ఉద్యోగులు



**నర్సంపేట. అక్టోబర్ 14 (జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో ఉద్యోగులు కండక్టర్ కొలిపాక రాంబాబు, డ్రైవర్ శ్రీను డ్యూటీ లో వరంగల్ బస్టాండ్ నుండి నర్సంపేట కి వచ్చుచున్న క్రమంలో స్కూల్ యూనిఫామ్ లో ఉన్న అమ్మాయి ని చూసారు. ఆమె ఉదయం ఇదే బస్సు ఎక్కి మళ్ళీ తిరుగు ప్రయాణం కొరకు అదే బస్సు ఎక్కింది. అనుమానం వచ్చి అమ్మా యిని వివరాలు అడగగా ఆమె గట్టి గీత మాధురి, వయస్సు 11స:రాలు, కొత్తగూడ మండలం ముస్మి గ్రామం అని చెప్పింది. స్కూల్ కి వెళ్లకుండా ఆమె వరంగల్ వచ్చింది. కండక్టర్, డ్రైవర్ అమ్మాయికి భోజనం పెట్టి వారి తల్లి ఫోన్ నెంబర్ అడిగి ఫోన్ చేసి సమాచారం అందింది నర్సంపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ . ఆదేశానుసరం డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, హరిప్రసాద్. మరియు సూపర్ వైజర్ల సమక్షంలో అమ్మాయిని తల్లి కి అప్పగించడం జరిగింది. వారు పేర్కొన్నారు

## ఉత్పత్తి లక్ష్యాల సాధన పై సమీక్ష సమావేశం



**భూపాలపల్లి, అక్టోబర్ 14 (జనం సాక్షి):**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సిఎండి ఆధ్వర్యంలో ఓబి ఆర్ కాంట్రాక్టర్లు , డైరెక్టర్లతో వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో డైరెక్టర్ పీపీ కె. వెంకటేశ్వర్లూ భూపాలపల్లి ఏరియా నుండి పాల్గొన్నారు. ఈ సమావేశానికి వెంకటేశ్వర్లూ భూపాలపల్లి ఏరియాలో పర్యటించి, కేటీకే ఓసి-2 %ఉ% ఓసి-3 ప్రాజెక్టను సందర్శించారు. ఈ సందర్శనలో ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి , ప్రాజెక్ట్ అధికారి శ్యామ్ సుందర్ , మేనేజర్ రామకాంత్ , సీఎంఓఏఐ అధ్యక్షుడు నజీర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితులు, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ఎదురవుతున్న సవాళ్లను ఆయన వివరంగా సమీక్షించారు. వర్షాల కారణంగా గనిలో నిల్వవున్న నీటిని తక్షణమే తొలగించి కచ్చితంగా పాటిస్తూ, సమర్థవంతమైన ఉత్పత్తి కొనసాగింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కె. వెంకటేశ్వర్లూ భూపాలపల్లి ఏరియాలోని విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, మిషినరీ సదుపాయాలపై సమీక్ష చేపట్టారు. యంత్రపరికరాలు, ఎలక్ట్రికల్ మెషినరీ, సర్వీస్ మరియు మైనింగ్ పరికరాల వినియోగం, నిర్వహణ అంశాలపై చర్చించి, అవసరమైన సాంకేతిక అభివృద్ధి చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లూ మాట్లాడుతూ .. ప్రతీ ఏరియా ప్రాజెక్ట్ స్థాయిలో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అందరూ సమన్వయంతో పని చేయాలి. భద్రతతో కూడిన ఉత్పత్తి సంస్థ అభివృద్ధికి మూలస్తంభం. ప్రతి ఒక్కరి సమష్టి కృషితోనే సింగరేణి మరింత ముందుకు సాగుతుంది" అని పేర్కొన్నారు. సాంకేతిక ఆధునీకరణ, సమర్థవంతమైన మానవ వనరుల యంత్రపరికరాల సద్వినియోగం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం అత్యవసరమని ఆయన హితవు పలికారు.

# జేరిపోతుల సుప్రియ జ్ఞాపకార్థం సాయి భోజన్



**బెల్లంపల్లి, అక్టోబర్ 14, (జనంసాక్షి)**బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జేరిపోతుల సుప్రియ జ్ఞాపకార్థంగా దాతలు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరిల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, ఆరెల్లి కుమార్, పత్రిక ప్రతినిధులు రంగసాగంతదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

## భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ రూరల్,అక్టోబర్14 (జనం సాక్షి)** జిల్లాలో భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి, సదా బైనామా, జనన%-%మరణ ధ్రువపత్రాలు, కుల%-%ఆదాయ%-%నివాస ధ్రువపత్రాలు,కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,ఎలక్షన్ ఫారమ్ పెండెన్సీలు, ప్రజావాణి,సిఎం ప్రజావాణి, కాళేశ్వరం ప్రాజెక్ట్ 28వ ప్యాకేజీ,సదర్ మాట్ బ్యారేజ్ భూసేకరణ,ఇసుక అక్రమ రవాణా వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి మండలంలో పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను వారానికొకసారి సమీక్షించి వేగంగా పరిష్కరించాలని, ప్రజలు సమర్పించిన దరఖాస్తులు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉండకుండా చూడాలని ఆదేశించారు. మండలాల వారీగా ఉన్న పెండింగ్ దరఖాస్తులు, ఇప్పటివరకు పరిష్కరించిన కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూభారతి వ్యవస్థలో సాంకేతిక సమస్యల వలన జాప్యం జరిగితే, తక్షణమే సాంకేతిక సహాయం పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సదా బైనామా దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని,సంబంధిత అర్జీదారులకు నోటీసులు జారీ చేసి,క్షేత్రస్థాయిలో పరిశీలించి,వేగంగా ఫైనల్ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు గ్రామస్థాయికి వెళ్లి దరఖాస్తులను ప్రత్యక్షంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ శాఖ ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండే శాఖ. భూమికి సంబంధించిన సమస్యలను ప్రజల సంతృప్తి కలిగేలా పరిష్కరించడం ప్రతి అధికారికి బాధ్యతని కలెక్టర్ స్పష్టం చేశారు. పౌరసేవల జారీలో వేగం అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. కుల, ఆదాయ,నివాస,జనన, మరణ ధ్రువపత్రాలు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, పైస్థాయికి పంపాలని ఆదేశించారు. పౌరసేవల గుర్తింపు పత్రాల జారీలో ఆలస్యం చేయరాదని, ప్రజలు దరఖాస్తు చేసిన వెంటనే పరిశీలించి ధ్రువపత్రాలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భారీ వర్షాలు,వరదలు వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ప్రత్యేక విపత్తు సహాయక కిట్లను కలెక్టర్ తహసీల్దార్లకు అందజేశారు. ఈ కిట్లలో అవసరమైన వస్తువులు, రక్షణ సామగ్రి,తక్షణ సహాయ సామగ్రి ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్,భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, తహసీల్దార్లు,రెవెన్యూ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా డిసిసి అధ్యక్షుల ఎన్నిక

### పరకాలలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం



**పరకాల, అక్టోబర్ 14 (జనం సాక్షి):**జిల్లా అధ్యక్షుల ఎన్నిక పారదర్శకంగా జరుగుతుందని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసమే సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన"సంఘటన్ సృజన్ అభియాన్ - ఏఐసిసి, పిసిసి పరిశీలకులతో" పరకాల నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య ,పిసిసి కో ఆర్డినేటర్ ఆదర్శ్ జైస్వాల్,అబ్జర్వర్ లుగా దుర్గం భాస్కర్, మసూద్,రేణుక పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో గుజరాత్ వేదికగా ప్రారంభమైన కాంగ్రెస్ సంఘటన్ శ్రియన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా నూతన డీసీసీ (డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ) నిర్వహించి అందరి అభిప్రాయం తీసుకుని ఏఐసీసీ కి అందచేస్తారని అన్నారు. ఏఐసీసీ అగ్రనాయకులు అన్ని కోణాల్లో ఆలోచించి అధ్యక్షుడి నియామకం పై నిర్ణయం తీసుకుంటారని వివరించారు. కింది స్థాయిలో నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు అధ్యక్షుడిని నిర్ణయించడం శుభ పరిణామమన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు తప్పకుండా పదవులు వస్తాయని అన్నారు. అనంతరం నియోజకవర్గం లోని మండలాల నుంచి నాయకుల అభిప్రాయాలను నేతల అభిప్రాయాలనుతీసుకున్నారు.

# దేవాదాయ శాఖలో అదనపు పోస్టులు మంజూరు చేయాలి



## అర్చక ఉద్యోగ జేపేసీ రాష్ట్ర కన్వీనర్ "డివిఆర్ శర్మ"

పాలకుర్తి, అక్టోబర్ 14 (జనంసాక్షి) రాష్ట్ర వ్యాప్తంగా దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఖాళీగా ఉన్న అదనపు పోస్టులను మంజూరి చేయాలని. తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ కోరారు. మంగళవారం హనుమకొండలోని మంత్రి నివాసంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను అర్చక జేఏసీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డివిఆర్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుండి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖలో అడిషనల్ పోస్టులు మంజూరు లేక పరిపాలన చాలా ఇబ్బందిగా మారిందన్నారు. దేవాదాయ శాఖలో వేల కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఒక్కో అధికారికి 10 నుండి 25 దేవాలయాల బాధ్యతలు ఉండడంతో పరిపాలన చాలా ఇబ్బందిగా మారిందనీ. గ్రేడ్ 1, గ్రేడ్2, గ్రేడ్3 కార్యనిర్వహణాధికారుల పోస్టులు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థికభారం లేకుండా దేవాదాయ శాఖ ఈఏఎఫ్ ద్వారా రాష్ట్ర ఖజానా కు చెల్లించే విధంగా 190 మంజూరి కోసం దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జేఏసీ,దేవాదాయ కమీషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ వినతి మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సహకారంతో ఆర్థిక శాఖ అనుమతి, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నుండి కూడా అనుమతి పొంది ఉన్నది. ఈ వారంలో జరగనున్న మంత్రి మండలిలో ముఖ్యమైన అంశంగా చేర్చి రాష్ట్ర మంత్రి మండలిలో 190 కార్యనిర్వహణ అధికారుల పోస్టుల తీర్మానం చేయించాలని మంత్రి కొండ సురేఖను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బేతి రంగారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు తక్కర్సు సత్యం, శ్యాం కుమార్, జైపాల్ రెడ్డి, కొత్తపల్లి వెంకటయ్య. ఓమ్ ప్రకాష్ లు పాల్గొన్నారు.

# ఇనుగాల కే జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలి



## యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండాల క్రాంతి

**ఆత్మకూర్, అక్టోబర్ 14 (జనం సాక్షి):** కార్యకర్తలకు అందుబాటులో ఉండే కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఏఐసీసీ పరిశీలకులు నవజ్యోతి పట్నాయక్, దుర్గా భాస్కర్లకు జిల్లా యూత్ కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ కుల సంఘాల నేతలు వినతి పత్రం అందజేశారు. మంగళవారం పరకాల నియోజకవర్గం లో జరిగిన సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండాల క్రాంతి యూత్ కాంగ్రెస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు తనుగుల సందీప్, యూత్ కాంగ్రెస్ దామెర మండల అధ్యక్షులు నల్ల సుధాకర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిలు దామర రాజు, కొమ్ము శ్రావణ్, కొమ్ము రాజు, ఫ్యాక్స్ డైరెక్టర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉడుత రాజేందర్, మండల సెక్రెటరీ సిలివేరు రాజు, ప్రధాన కార్యదర్శి బుస శివకుమార్, బాలాజీ రమేష్, పూలపాక వినోద్ పాటు కాంగ్రెస్ జిల్లా నేతలు కుల సంఘాల నేతలు వినతిపత్రం అందజేశారు. జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గుండాల క్రాంతి మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారం లేకున్నా ఎలాంటి పదవులు లేకున్నా ఆర్థికంగా అందుబాటులో ఉంటూ పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు కష్టసుఖాల్లో పాలుపంచుకొని ఆర్థికంగా అండగా నిలిచిన నేత కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రం రెడ్డి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని పరిశీలకులను కోరారు. అప్పుడే కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుంది స్థానిక సంస్థ ఎన్నికల్లో కానీ రాబోయే ఇతర ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు రాకుండా పోతాయని మీరైనా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్న నేతలకు అవకాశం ఇవ్వాలని కోరారు. అవినీతి బిఆర్ఎస్ పార్టీని ఎండగట్టాలంటే కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి కే సాధ్యమవుతుందని ఈ విషయాన్ని పరిశీలించాలని యూత్ కాంగ్రెస్ నేతలు ఏఐసిసి పరిశీలకులకు మొరపెట్టుకున్నారు. కాంగ్రెస్ కోసం పనిచేసే నాయకుల కార్యకర్తల మీద బి ఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దాడులు దౌర్జన్యాలు జరిగినవి అక్రమ కేసులు పెట్టించి కోర్టులో చుట్టూ తిరుగుతున్నామని మాకు అండగా నిలిచిన నేత కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి అని ఈ విషయం కూడా పరిశీలించాలని యూత్ కాంగ్రెస్ నేతలు తెలిపారు. పరకాల నియోజకవర్గం లోని యూత్ కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ నేతలు కుల సంఘాలు కూడా చైర్మన్ కి జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే మేమంతా అండగా నిలుస్తామని 500 మందితో సంతకాలు చేయించి వినతిపత్రం అందజేసినట్టు ఆత్మకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్ తెలిపారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

## లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కాసమల్ల

**లక్షెట్టిపేట అక్టోబర్ 14, జనం సాక్షి**నేటి బాలలే రేపటి పౌరులు లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కాసమల్ల అన్నారు. మంగళవారం లక్షేటిపేట పట్టణంలోని వైష్ణవి మహిళ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. మహిళలు సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని నిలబడాలని ఆయన సూచించారు. మంచి చదువులు చదువుకొని టాప్ పొజిషన్లో ఉన్నతమైన స్థానాల్లో ఎదగాలని బాలికలు గోల్ కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలోలక్షట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, న్యాయవాదిలు గడికొప్పుల కిరణ్, రవీందర్ , రహమతుల్లా,చాతరాజు శివ, కళాశాల ప్రిన్సిపాల్



ఆకుల కిరణ్ మరియు ఐసిడిసి సూపర్వైజర్ వాణి , ఎస్ఐ అన్వర్ మరియు విద్యార్థులను కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

# పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

## గ్రామపంచాయతీ కార్యదర్శి అనురాధ



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 14 ( జనం సాక్షి ) :**పౌష్టికాహారం తోనే గర్భిణీలు, బాలింతలు, చిన్నారు లు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని గ్రామపంచాయతీ కార్యదర్శి అనురాధ అన్నారు. మండలంలోని రాఘవ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఒకటవ, రెండవ అంగన్వాడి సెంటర్లఆధ్వర్యంలో మంగళవారం అంగన్వాడి టీచర్ లు సిహెచ్ సుకన్య, జే అనసూర్య అధ్యక్షతన పోషణ మాస మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.పోషణ మాసోత్సవాల్లో భాగంగా ఆరోగ్యకరమైన వంటకాలపై సమావేశం నిర్వహించి, స్థానిక ఉత్పత్తులు, బొమ్మలు, పౌష్టికాహార పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించడం జరిగింది. అనం తరం పాఠశాల ప్రాంగణం లో మొక్కలు నాటి, కిశోర బాలికల కోసం రక్తపరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అనురాధ మాట్లాడుతూ సమతుల ఆహారం తో సంపూర్ణ ఆరోగ్య సమసమాజం రూపుదిద్దుకుం టుందని అన్నారు. ఈ నెల16వ తేదీ వరకు జరగనున్న పోషణ మహోత్సవా ల్లో అంగన్వాడీ టీచర్లు ప్రతి ఇంటిని సందర్శించి పోష ణలోపంఉన్న గర్భిణీలను, తల్లులను, చిన్నారులను గుర్తించి ఆరోగ్య వంతులుగా చేయడం ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశం అని తెలిపారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణ కు చర్యలు తీసుకోవాలని సూచించారు.పిల్లలకు సక్ర మంగా పోషకాహారంఅందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అంగన్వాడి టీచర్ల పై ఉందని అన్నారు. పోష ణ మాస ఉత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్లు సిహెచ్ సుకన్య, జె అనసూర్య, గ్రామ పెద్దలు, యువకులు,ఆశా కార్యకర్త లు, గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 14, జనంసాక్షి** .జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి వైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో లక్ష్యసాధనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తిచేసే విధంగా ఆయా రైస్ మిల్లర్ల నిర్వాహకులు కృషి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు రైస్ మిల్లర్లను సమన్వయం చేసుకుంటూ లక్ష్యాలను పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం ఖరీఫ్ 2025- 26 సంవత్సరానికి సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టేందుకు సన్నాహాలు చేస్తుందని, ఈ నేపథ్యంలో రైస్ మిల్లులలో సి.ఎం.ఆర్. లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. బ్యాంకు గ్యారంటీ, డిఫాల్టర్ గా ఉన్న రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు. అనంతరం రైస్ మిల్లుల వారీగా పెండింగ్ ఉన్న సి.ఎం.ఆర్. లక్ష్యాల వివరాలను సమీక్షించి త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యమత్వం చాటుకున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియా లో ప్రైవేట్ సెక్యూరిటీ గా పనిచేస్తున్న వి భాస్కర్ అనే సెక్యూరిటీ గార్డ్ గత నెలలో రోడ్డు ప్రమాదంలో గాయాలపాలుకాగా తోటి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ అందరూ కలిసి ఐకమత్యమై డబ్బులు కలెక్ట్ చేసుకుని ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కా రెడ్డి చేతుల మీదుగా మంగళవారం 15, 100/- రూపాయలు వి భాస్కర్ కు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కాంట్రాక్టర్ గోపి,సూపర్వైజర్ శ్రీకాంత్,సిరిపురం రాజేశం,ఆవుల రమేష్,బుక్య రవి, ఆడెపు భాస్కర్, సిహెచ్ భీమేష్, ఆఫీసు సిబ్బంది, జమదారులు తదితరులు పాల్గొన్నారు.

# బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 14(జనం సాక్షి):** మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అక్కడి వైద్య సేవల అమలును సమగ్రంగా పరిశీలించారు. ఆయన ముందుగా అవుట్ పేషెంట్ విభాగాన్ని సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల విధానాన్ని ప్రత్యక్షంగా గమనించారు. అనంతరం రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సవివరంగా ఆరా తీసి, తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే సిబ్బందితో సమావేశమై, సేవా ధోరణి, రికార్డు నిర్వహణ, ఔషధాల సరఫరా, శుభ్రత మరియు వ్యాధి నివారణ చర్యల అమలు వంటి అంశాలపై సమీక్ష జరిపారు. వైద్య సిబ్బందికి రోగుల పట్ల మరింత శ్రద్ధ, మర్యాద మరియు సేవాభావంతో వ్యవహరించవలసిందిగా సూచించారు. ప్రజలకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో పరిశుభ్రత, రికార్డు నిర్వహణ, ల్యాబ్ సేవలు, మాతా-శిశు ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, ప్రజారోగ్య కార్యక్రమాల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని,అన్ని జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమగ్రంగా అమలు చేయాలని, ప్రతి కార్యక్రమం లక్ష్యాలు పూర్తిగా నెరవేర్చబడేలా కృషి



చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రవంతి, అనిల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నిర్వహణ సమర్థవంతంగా జరగాలి

వచ్చే చెత్త ను ఎప్పటికప్పుడు డంప్ యార్డు కు తరలించాలని ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో రెండు వాటర్ సర్వీసింగ్ పాయింట్ ను ఏర్పాటు చేసి చెత్త అందజేసిన అనంతరం వాహనాలు వాటర్ సర్వీసింగ్ చేసుకొని వెళ్ళే లా చూడాలని తద్వారా వాహనాలలో మిగిలిపోయి ఉండే లీచెట్ తొలగించబడి వాహనాలు దెబ్బతినకుండా మరమ్మతులకు గురికాకుండా దీర్ఘ కాలం పనిచేస్తాయని ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో పని చేసే సిబ్బంది మాస్క్ లు గ్లౌజులు తప్పని సరిగా ధరించాలని వాహనాలకు చిన్న చిన్న రిపేర్లు ఉంటే డ్రైవర్ లు వాటిని సరిచేసుకోవాలని ప్రస్తుతం ఉన్న కంటైనర్ లకు తోడు అదనం గా మరో కంటైనర్ అందుబాటు లో ఉంచుకుంటూ చెత్త తరలింపు లో జాప్యం జరగకుండా చూడాలని ట్రాన్స్ ఫర్ స్టేషన్ కు సంబంధించిన హార్టికల్చర్ ఇంజనీరింగ్ పనులకు సంబంధించి ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయం తో పని చేయాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ లు రవి కుమార్, మహేందర్, డి ఈ లు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, రాగి శ్రీకాంత్, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, ఏ ఈ లు నరేష్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బోథ్ ఎమ్మెల్యే

**బోథ్, అక్టోబర్ 14(జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని రహమత్ నగర్,కార్మిక నగర్ డివిజన్ కన్వీనర్లతో సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం ఇంటింటా తిరుగుతు ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత గోపీనాథ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.స్థానిక ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన కోరుతుంది అన్నారు.ఆయన వెంట బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఉన్నారు.

## బ్రాహ్మణపల్లి కేజీబీవీ ఎస్ఓపై చర్యలు తీసుకోవాలి

**డిఇఓకు ఎన్‌టివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు అంగోత్ చందులాల్ వినతి**

**గూడూరు,అక్టోబర్14(జనంసాక్షి) :** బ్రాహ్మణపల్లి (కేజీబీవీ) ఎస్.ఓ పోలేపల్లి సునీతను వెంటనే సస్పెండ్ చేయాలని ఎన్ టి వి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు అంగోత్ చెందులాల్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా విద్యాధికారి (డిఈఓ) రవీందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ)లో ఎస్.ఓ బియ్యం అమ్మకం ఘటనపై ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోందని, నెల రోజుల క్రితం బియ్యం అమ్మకంలో పట్టుబడినప్పటికీ ఇప్పటివరకు సంబంధిత అధికారులు నుండి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు అంగోత్



చందులాల్,ఎన్.టి.వి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్‌లు అన్నారు. సంఘటిత అవినీతిపై సమగ్రమైన విచారణ జరిపించి,బ్రాహ్మణపల్లి కేజీబీవీ ఎస్.ఓ పోలేపల్లి సునీత ను వెంటనే సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ వ్యవహారంపై సంబంధించిన శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తు, పాఠశాలల్లో ఇలాంటి అవినీతి ఘటనలకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## రజకుల సమస్యలు పరిష్కరించాలి

**నస్పూర్(జనంసాక్షి):** శ్రీరాంపూర్ లోని అరుణక్క నగర్,ఆర్కే8 కాలనీలో గల రజకుల సమస్యల పరిష్కరించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



పాయిదాల రాములు శ్రీరాంపూర్ లో రజకులను కలుసుకున్న సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ పరిధిలో 40కి పైగా రజకుల కుటుంబాలు కులవృత్తి పైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ రజకల జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రజక వృత్తిదారులకు మోపెడ్ వాహనాలు ఇవ్వాలని ప్రభుత్వ హాస్టల్లో,ప్రభుత్వ ఆసుపత్రులలో,పోలీస్ బెటాలియన్స్‌లో రజకులకే దోబీ పోస్టులు కేటాయించాలని,ప్రభుత్వ స్థలాలలో రజకులకు దోబీ ఘాట్లు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముస్కె చందర్,రజక వృత్తిదారులు అన్నారపు తిరుపతి,జంగా పెల్లి పాపయ్య,బండి లక్ష్మయ్య,పైతర గట్టయ్య,రాచర్ల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షకుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**(శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియా సింగరేణి సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే టైలరింగ్,మగ్గం వర్క్, బ్యూటీషియన్,ఫ్యాషన్ డిజైన్ వృత్తి శిక్షణ కోర్సుల శిక్షణకు పదవ తరగతి ఆపై విద్యార్హతలు కలిగిన ఆసక్తి గల మహిళ(సింగరేణి ఉద్యోగస్తుల డిపెండెంట్,భూ నిర్వాసితుల)శిక్షకులు దరఖాస్తులు చేసుకోవల్సిందిగా ఏరియా సింగరేణి పర్సనల్ డీజీఎం అనిల్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.శిక్షకులు ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో బయోడేటాను అక్టోబర్ 21వ తేదీ లోపు ఏరియా సింగరేణి పర్సనల్ డిపార్టుమెంటులో అందజేయాలని తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాల గడువు పెంపు

**ప్రిన్సిపాల్ ఎం.సుధాకర్**



**నిర్మల్ రూరల్, అక్టోబర్14 (జనంసాక్షి) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్య సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాల గడువును అక్టోబర్ 15 వరకు పొడిగించినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్,అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ యు.గంగాధర్ లు తెలిపారు.నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ, బీకాం,బీఎస్సీ మొదటి సంవత్సరం ప్రవేశాలతో పాటు ద్వితీయ సంవత్సరం,తృతీయ సంవత్సరం ప్రవేశాలకు ఇదే గడువు వర్తిస్తుందని తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు లేదా సమాన అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 7382929703.9951002964 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు

## మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ

**గూడూరు,అక్టోబర్14(జనంసాక్షి):** పోలీసు విధుల్లో ప్రాణత్యాగం చేసిన ధైర్యవంతులైన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న,"పోలీస్ సంస్మరణ దినోత్సవంగా నిర్వహించబడు తుతుందని ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర



పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలను ఆంగ్లం,తెలుగు,ఉర్దూ,భాషల్లో నిర్వహించబడుతుందని 6వ తరగతి నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులందరు ఈ పోటీలో పాల్గొనవచ్చునని ఎస్ఐ గిరిధర్ రెడ్డి తెలిపారు.

"మత్తు పదార్థాల సమస్య నిరోధించడంలో పోలీసు పాత్ర మరియు విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విధానం గురించి వ్యాసరచన పోటీ ఉంటుందని తెలిపారు. https://forms.gle/jaWLdt2yhNrMpe3eA లింక్‌పై క్లిక్ చేసి పేరు,విద్య,ఇతర వివరాలు నమోదు చేయాలని, వ్యాసం పేపర్‌పై రాసి,దానిని ఫోటో లేదా పిడిఎఫ్ రూపంలో అప్‌లోడ్ చేసి,500 పదాలకు మించకుండా రాసి సబ్మిట్ చేయాలని సూచించారు. వ్యాసం పంపించుటకు ఈనెల 31లోపు పంపించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచిన వారికి మొదటి, రెండవ, మూడో బహుమతి పొందిన విజేతలకు మెమెంటోలతో పాటు బహుమతులు అందజేయబడతాయని తెలిపారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**రాయపర్తి,అక్టోబర్ 14(జనంసాక్షి):** రాయపర్తి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాని మంగళవారం అడిషనల్ కలెక్టర్ సంధ్యరాణి సందర్శించి 22ఏ రిజిస్ట్రేషన్,సాదా బైనామ పెండింగ్ అప్లికేషన్ వివరాలు తెలుసుకుని,సమస్యలు త్వరగా పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముల్కనూరి శ్రీనివాస్,డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్క జొన్న, సోయాబీన్ పంటల కొనుగోళ్ళు ప్రారంభించాలి

**బోథ్, అక్టోబర్ 14(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం సోయాబీన్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని బోథ్ మండల బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రైతుల వద్ద నుండి దళారులు తక్కువ ధరకే కొనుగోలు చేపట్టడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి వెంటనే కొనుగోలు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో నారాయణ రెడ్డి,సురేందర్ యాదవ్,ఎలుక రాజు,రమణ గౌడ్,సుభాష్, ప్రవీణ్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బిఆర్ ఎస్ నాయకుల ఆర్థిక సాయం

**గణపురం: అక్టోబర్ 14(జనం సాక్షి):** బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నగరంపల్లి గ్రామానికి చెందిన మేకల సలేంద్రం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 3 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తొట్ల రాజుగొల్ల, జాలిగాపు రవి ,శ్రీ పెల్లి రమణాచారి,ఈడబోయిన గట్టయ్య,వెంగళ బుచ్చయ్య,



మంగ గోపాల్, మంగరాజు , భూక్యా రాజకుమార్, సమ్మయ్య,, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్ వినియోగం పెంపే లక్ష్యం

**నెక్కొండ (జనంసాక్షి) :** నెక్కొండ మండలం కేంద్రంలోని మంగళవారం జరిగిన సౌర విద్యుత్ అవగాహన సదస్సు విద్యుత్ సబ్ ఇంజనీర్ నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్, హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రతి ఇంటికి సౌర విద్యుత్ వ్యవస్థను అందించడమే లక్ష్యంగా ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం అమల్లోకి వచ్చింది. ఈ క్రమంలో రెడ్‌కో జిల్లాల్లో అధికారులు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఇదే దిశగా రెడ్‌కో జిల్లా నేతృత్వంలో పలు గ్రామాల్లో సౌర విద్యుత్ వినియోగంపై సమావేశాలు జరిగాయని అందులో భాగంగా నే విద్యుత్ బిల్లులు తగ్గించుకోవడానికి, పర్యావరణ పరిరక్షణకు సౌరశక్తి వినియోగం అవసరం. సౌర విద్యుత్ వినియోగం పెంచడం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గడమే కాకుండా గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయని, పౌరులు సబ్సిడీతో సులభంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవచ్చని అయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలను పొందడానికి https://pmsuryaghar.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతీ గ్రామం కనీసం పది ఇళ్లలో అయినా సోలార్ ప్యానెల్స్ అమర్చడం లక్ష్యంగా అధికార యంత్రాంగం కృషి చేస్తోందని ,విద్యుత్ వినియోగం తగ్గించడం ద్వారా భవిష్యత్తులో ప్రజలకు ఆర్థిక భారం తగ్గించాలని ప్రభుత్వాలు ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. ఎక్కువ సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకున్న గ్రామానికి ప్రభుత్వం ప్రోత్సాహంగా ఒక కోటి రూపాయలు ఆ గ్రామ



అభివృద్ధి కోసం ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. ఒగ్గు దారా వచ్చే కరెంటు వల్ల పర్యావరణం నష్టం కలుగుతుందని, నీటి డ్యాములతో ఖర్చు అధికమవుతుందని, సోలార్ భారత భూభాగానికి అనుకూలంగా ఉందని సూర్యగ్రహానికి భూగ్రహం దగ్గరగా ఉండటం వల్ల వేడి ఎక్కువగా ఉంటుందని ఇది మనకు ఒక వరం లాంటిదని అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. జిల్లాలో సోలార్ కోసం తెలంగాణ రెడ్ కో పథకం కింద గ్రామాలను ఎంపిక చేయడం కోసం కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పడి ఆ కమిటీ ఎంపి చేసిన గ్రామాలలో నెక్కొండ ఒకటని ఆయన అన్నారు.

## మైలారం గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభం



**రాయపర్తి, అక్టోబర్ 14 (జనంసాక్షి):** శాంతి భద్రతలకు, ప్రజల రక్షణ కోసం అత్యంత ప్రాధాన్యమైనవి సిసి కెమెరాలు అని ఏసీపీ నరసయ్య అన్నారు.మండలంలోని మైలారం గ్రామంలో దాతల సహకారంతో ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంగళవారం ఏసీపీ నరసయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు పోలీస్ శాఖకు చాలా ముఖ్యమైనవి అని,ఇవి క్రైం నివారణలో,విచారణలో,ట్రాఫిక్ పర్యవేక్షణలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు.ఒక కెమెరా 100 మందితో సమానమని,అనుమానాస్పద కార్యకలాపాలను ముందే గుర్తించవచ్చని అన్నారు.కేవలం సాంకేతిక పరిజ్ఞానంతో కాకుండా ప్రజల సహకారం కూడా చాలా అవసరమని అన్నారు.మీ ఊరిలో ఏదైనా అనుమానాస్పదం కనిపిస్తే,వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ పటిష్టమైన భద్రతా చర్యలు మన గ్రామ అభివృద్ధికి,యువత భవిష్యత్తుకు ఒక బలమైన అడుగని అన్నారు.గ్రామానికి సీసీ కెమెరాలు అందించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు,ఎస్సై ముత్యం రాజేందర్,దాతలు,గ్రామ పెద్దలు,గ్రామ పుర ప్రముఖులు యువకులు,మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## డాక్టరేట్ పట్టా అందుకున్న ఎడెల్లి కావ్య

**స్టేషన్ ఘన్పూర్ అక్టోబర్ 14 ( జనం సాక్షి) :** మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన ఎడెల్లి ఐలయ్య అన్నపూర్ణ దంపతుల కూతురు డాక్టర్ ఎడెల్లి కావ్య డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈనెల 13న చెన్నై ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్ర మంలో మధ్యతరగతి కుటుంబానికి చెందిన డాక్టర్ ఎడెల్లి కావ్య ఫార్మసీ, ఫార్మకోగ్నోసి డిపార్ట్మెంట్ నందు డాక్టరేట్ పట్టాను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా పట్టాను అందుకోవడం జరిగింది.అమ్మనాన్నల కలని నెరవేర్చిం దకు చాల సంతోషం వ్యక్తం చేసారు. అలాగే కుటుంబ సభ్యుల సపోర్ట్ తో విజయం సాధించడం గర్వకారణం అని తెలియజేసారు. డాక్టరేట్ పట్టా అందుకున్న ఎడెల్లి కావ్యను గ్రామస్తులు అభినందించారు.

## కస్తూర్బాలో ఆకస్మిక తనిఖీ



**మహబూబాబాద్ బ్యూరో , అక్టోబర్ 14 (జనం సాక్షి):** మంగళవారం నెల్లికుదురు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ మరియు షెడ్యూల్డ్ కులాల హాస్టల్ లను మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందిస్తున్న విద్యా, వసతి, భోజన సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. అలాగే మానసిక ఆరోగ్య, క్రీడలు, వ్యాయామం లాంటి తదితర అంశాలు పై కూడా విద్యార్థులకు నిత్య అవగాహన చేయాలని తెలిపినారు. అదేవిధంగా అధికారులు విద్యార్థులు మరియు సిబ్బందికి వర్షం, చలి కాలంలో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా నీటి పరిశుభ్రత పాటించడం, పాఠశాలలో నీరు నిల్వ ఉండనివ్వకపోవడం, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి, శుభ్రమైన ఆహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, విరేచనాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులు నివారించవచ్చని విద్యార్థులకు వివరించారు. అలాగే, జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనపడితే అధికారులు వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని, స్వీయచికిత్స చేయరాదని అధికారులకు సూచించారు.

## రిజర్వేషన్ల సాధన కోసం 18న బంద్ విజయవంతం చేయాలి

### బీసీ రాజ్యాధికార సమితి జిల్లా మహిళా నాయకురాలు రజిత




**గణపురం: అక్టోబర్ 14(జనం సాక్షి):** బీసీ జెఏసి ఆధ్వర్యంలో ఈనెల 18న తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా మహిళా నాయకురాలు మేకల రజిత విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం కోసం బీసీ జెఏసి బంద్ తలపెట్టిందని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్, ఆదేశాలతో రాష్ట్ర కమిటీ సభ్యులు వంగ

రవి యాదవ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా రిజర్వేషన్ సాధన కోసం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని బీసీ సంఘాలు సంయుక్తంగా జేఏసీ ఏర్పాటు చేసి 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు చేపట్టిన బంద్ కార్యక్రమాన్ని బిసి వర్గాలన్నీ తమ బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని రజిత అన్నారు.

## డిఈ రాంబాబుని సన్మానించిన విద్యుత్ ఉద్యోగులు

**స్టేషన్ ఘన్పూర్ అక్టోబర్ 14 ( జనం సాక్షి ) :** అపజయమెరుగని అపరభగీరథుడు స్టేషన్ ఘన్పూర్ డివిజన్ డిఈ ఆపరేషన్ ఘనపూర్ టిజిఎన్పిడిసిఎల్ రాంబాబు అని, డిఈగా బాధ్యతలు చేపట్టి సంవత్సర కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా డిఈ రాంబాబు ని విద్యుత్ ఉద్యోగులు శాలువా, మెమౌంటుతో ఘనంగా సన్మానించారు. సరిగ్గా సంవత్సరం క్రితం స్టేషన్ ఘన పూర్ (డివిజనల్ ఇంజనీర్) డిఈ ఆపరేషన్ ఘనపూ ర్ టిజిఎన్పిడిసిఎల్ గా భాధ్యతలు స్వీకరించిన ఎలి శెట్టి రాంబాబు సంవత్సరంలోనే ఎన్నో అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టి అనతి కాలంలోనే దిగ్విజయంగా మంచి పేరు సంపాదించారు.



# 16న శాంతియూత నిరసనలో పాల్గొనండి

### ఉద్యోగ, ప్రజా సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ



**పర్వతగిరి , అక్టోబర్ 14 ( జనం సాక్షి) :** ఉద్యోగ సంఘాలు, ప్రజాసంఘాలు ఉమ్మడిగా చేపడుతున్న నిరసన కార్యక్రమంలోపాల్గొనాల్సిందిగా పిలుపుదేశఅత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన జస్టిస్ గవాయి గారిపై సుప్రీంకోర్టు హాలులో జరిగిన దాడిని ఖండిస్తూ పర్వతగిరి అంబేద్కర్ సెంటర్లో గురువారం 16-10-2025 సాయంత్రం 4 గంటలకు శాంతియుత నిరసన కార్యక్రమం జరుగును. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరగడం అంటే ఈ దేశం మీద దాడి జరిగినట్టే, ఆ దేశ సమగ్రత మీద దాడి జరిగినట్టే. కాబట్టి ఈ దాడిని ఖండించడం ప్రతి ఒక్క భారతీయ పౌరుడి బాధ్యత . ఈ సందర్భంగా చేపట్టే శాంతియుత నిరసన కార్యక్రమంలో ఉద్యోగ, విద్యార్థి యువజన, అన్ని ప్రజా సంఘాల నాయకులు మహిళా సంఘాల నాయకులు అందరూ స్వచ్ఛందంగా కలిసి వచ్చి ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఉద్యోగ, ప్రజా సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ వర్కాల పరుశరామ్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు శానం. వెంకన్న సమాచార హక్కు జిల్లా నాయకులుగారె జయరాజ్ ,స్వెరోస్ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి కోరారు.

## వరిలో తెగుళ్లు వాతావరణ మార్పుల వల్లే

### ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్



**మంగపేట అక్టోబర్ 14(జనంసాక్షి) :** వరి పంటలో అధిక తెగుళ్లల కు ప్రధాన కారణం అధిక వర్షాలు సంభవించడం అలాగే ప్రస్తుత వాతావరణ మార్పుల వలనే అని ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం ఆయన పలు గ్రామాలలోని వ్యవసాయ క్షేత్రాలను ఏఈఓ మహేష్ తో కలిసి సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణం పరిస్థితుల వలన వరి పంటలో బ్యాక్టీరియా, ఆకు ఎండు తెగులు, ఆకు చుట్టుపురుగు ఉధృతి అధికంగా ఉండటాన్ని వరి పంటలో గమనించినట్లు వారు తెలిపారు. ఆకు ఎండు తెగులు నివారణకు పూత దశలో ఉన్న వరి పొలాలకు ప్లాంటోమైసిన్ లేదా పోసా మైసిన్ ఎకరానికి 100 గ్రాముల చొప్పున అలాగే పూత దశలో లేని వరి పొలాలకు ప్లాంటోమైసిన్ అలాగే కాపర్ ఆక్సి క్లోరైడ్ ఎకరానికి మూడు గ్రాములను ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.

## గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**టేకుమట్ల అక్టోబర్ 14 (జనంసాక్షి) :** టేకుమట్ల మండలంలోని సోమన్ పల్లి గ్రామంలో టేకుమట్ల సెక్టార్ లెవెల్ అంగన్వాడి పోషణ మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్.సరోజన హాజరై, మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారంతోనే శిశువు ఎదుగుదల సరిగా కొనసాగుతుందని వివరించారు. చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని కిశోర బాలికలు తీసుకోవాలని, తద్వారా బాలికలు ఆరోగ్యవంతంగా ఉండడంతో విద్య రంగంలో అభివృద్ధి చెంది, ఉద్యోగరంగం వైపు ప్రయాణిస్తూ, సమాజ అభివృద్ధికి దోహదపడతారని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం, చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ రాజు ,మానస, ఏఎన్ఎం సునీత, ఆశ వర్కర్ రమ, ఎం.ఎస్.కె డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అనూష, మమత, ఐకెపి ఏపీఎం మంజుల, సిసి ఉమ, అంగన్వాడి టీచర్లు చంద్రకళ, స్వప్న, తిరుమల, భాగ్యలక్ష్మి, రమ, నిర్మల ,విమల, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం తరలి వెళ్లిన భక్తరామదాసు ట్రస్ట్ సభ్యులు

**గణపురం, అక్టోబర్ 14(జనం సాక్షి):** సీతారామచంద్ర స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా భద్రాచల పుణ్యక్షేత్రంలో భక్త రామదాసు ట్రస్ట్ ఆధ్వర్యంలో రామదాసు పదవతరం వారసులు శ్రీకంచర్ల శ్రీనివాస రావు సమక్షంలో మంగళవారం నిర్వహించిన గిరి ప్రదక్షణ కార్యక్రమం భక్తుల రామనామ సంకీర్తనలు కోలాటాలు నృత్య ప్రదర్శన నడుమ అత్యంత కోలా హలంగా కనుల పండుగగా భక్తిశ్ర ద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ఈవో, కంచర్ల శ్రీనివాసరావు రామదాసు భక్తి మండలి చెల్పూర్ వారి రామకోటి పుస్తకాలను ఆవిష్కరించారు.